01ATP19F_01ATP19F.qxd 19-12-2024 PM 10:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 20 డిసెంబర్ 2024 పేజీలు : 04

రాష్ట్రంలో ఈ నెల 27న నియోజకవర్గ స్థాయిలో కరెంటు చార్జీల పెంపుపై నిరసనలు

- మళ్లీ జనవరి 2న ఫీజ్ రీయెంబర్స్ మెంట్‌పై నిరసనలు
- పోరుకు సిద్ధం కండి.. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటా..
- వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, సమావేశానికి హాజరైన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ నాయకులు

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై కేవలం ఆరు నెలలకే మనం పోరాటం చేయాల్సి వస్తోంది. నేను కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలకు సిద్ధం కావాలని ఈ నెల 27వ తేదిన పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని, రాష్ట్రంలో నియోజకవర్గ స్థాయిలో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పెరిగిన విద్యుత్ బిల్లులను చూపిస్తూ వాటిని కాల్చి వేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మళ్లీ జనవరిన 2వ తేదిన ఫీజ్ రీయెంబర్స్‌మెంట్, వసతి దీవెన మీద నిరసన కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నట్లు వైసీపీ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్‌బేటి అయ్యారు. ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి వైఎస్.జగన్ మాట్లాడుతూ.. ఆంధ్రలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కుంభకోనాల మీద కుంభ కోణాలు జరుగుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా చంద్రముఖిగా మారిపోయారని ఆయన ధ్వజమెత్తారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా ఇలా మాఫియాలు చేస్తున్నారని, ఇలాంటి సమయంలో మనం గొంతు విప్పాలని వైసీపీ పార్టీ నేతలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం అని ఆరు నెలలు తిరక్కముందే చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకం వచ్చిందని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్న తీరును మిగతా 4 లో...

పుడా చైర్మన్ పీఠం ఎవరికో..?

- ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ - అధిష్టానం చూపు.. ఎటువైపు..?

బోయ రామాంజినేయులు ,

రామారావు,

లక్ష్మణరావు

పుట్టపర్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పనిచేసిన వారికే పదవులు... నామినేటెడ్ పోస్టుల భర్తీ నేపథ్యంలో మొదటినుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు చెబుతున్న మాట ఇది. ఇప్పటికే ఇదే తరహాలో పలు కీలకమైన నామినేటెడ్ పదవులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తూ వస్తోంది. జిల్లాకే తలమానికమైన అంతర్జాతీయ ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తిలో పలువురు కూటమినేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఖిపుడాఖి ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో అగ్రకుల నేతలే చైర్మన్ పదవిని దక్కించుకుంటూ వస్తున్నారు. ఈసారైనా ఈ పదవిని కూటమి ప్రభుత్వం బీసీలకు కేటాయిస్తుందని అణగారిన వర్గాలకు చెందిన నేతలు ఆశతో ఎదురుచూస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రధానంగా వాల్మీకి, వడ్డెర సామాజిక వర్గాలు అధికంగా ఉన్నాయి. ప్రతి ఎన్నికల్లోను వివిధ రాజకీయ పార్టీల జయాపజయాలను శాసించే స్థాయిలో ఈ రెండు సామాజిక వర్గాలు ఉండడం గమనార్హం. మొట్టమొదట 1992లో శ్రీ సత్య సాయి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఆవిర్భవించింది. 1994లో మొట్టమొదటి సుడా చైర్మన్ గా కమ్మ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శంకరప్ప నియమితులయ్యారు. 2004లో పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా రూపుదిద్దుకున్న అనంతరం అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కోటా సత్యంను పుడా చైర్మన్ గా నియమించారు. తర్వాత 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కమ్మ సామాజిక వర్గానికి చెందిన కడియాల సుధాకర్ నాయుడును చైర్మన్ గా నియమించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీనరసమ్మకు పుడా చైర్ పర్సన్ గా అవకాశం దక్కింది. బీసీ సామాజిక వర్గాలను తమ వైపు తిప్పుకునే వ్యూహం లో భాగంగా వైసీపీ అధిష్టానం మొదటిసారిగా ఈ పదవిని బీసీ మహిళకు కట్టబెట్టింది. ప్రారంభం నుంచి నేటిదాకా తెలుగుదేశం పార్టీలో బీసీలకు పుడా చైర్మన్ పదవి దక్కకపోవడంతో ఈసారి ఖచ్చితంగా ఈ పదవి బీసీలకే దక్కు తుందని పలువురు బీసీ నేతలు ఆశతో ఎదురుచూ స్తున్నారు. ఇందులో భాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బోయ రామాంజనేయులు చైర్మన్ పదవికోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వస్తున్న రామాంజి నేయులుకు బీసీ మిగతా 3 లో...

'ట్రాన్స్‌ఫార్మర్' దొంగల అరెస్టు

- 630 కిలోల రాగి, అల్యూమినియం, వైర్లు స్వాధీనం - వివరాలు వెల్లడించిన ఎస్పీ జగదీష్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్, స్వాధీనం చేసుకున్న రాగి, అల్యుమినియంను చూపుతున్న పోలీసులు

అనంతపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి, అల్యూమినీయం దొంగలిస్తున్న అంతర్రజిల్లా దొంగలను అరెస్టు చేశారు. వారి నుంచి రైతుల వ్యవసాయ కనెక్సన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్సు ఫార్మర్లలోని 630 కిలోల రాగి మరియు అల్యుమినియం, వైర్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేశారు. గురువారం మీడియా సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ జగదీష్ వెల్లడించారు. రాఘవేంద్ర, నూతిమడుగు గ్రామం, కంబదూరు మండలం, చిరంజీవి, రాంపురం గ్రామం, కంబదూరు మండలం, పరందామ, రాంపురం గ్రామం, కంబదూరు మండలం, ఎర్రిస్వామి, నుతిమడుగు గ్రామం, కంబదూరు మండలానికి చెందిన వీరు గ్రూపుగా ఏర్పడి ఉమ్మడి జిల్లాలోని పలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను దొంగలించేవారు. వీరిలో రాఘవేంద్ర కీలకమైన నిందితుడు. ఇతను వృత్తిరీత్యా ఎలెక్ట్రీషియన్. విద్యుత్ శాఖ స్థానిక అధికారులకు మరియు హెల్పర్లకు సపోర్ట్ వర్కర్‌గా వెళ్లేవాడు. పని ఉన్న రోజు ఇతనికి కూలీ ఇచ్చేవారు. సొంత ఇల్లు కట్టుకోవాలనే చిరకాల కోరిక అతనికి ఉండేది. రోజువారీ వచ్చే కూలీ డబ్బులతో కుటుంబ పోషణకు సరిపోయేది. ఈక్రమంలో ఇల్లు అయ్యే నిర్మాణపు ఖర్చుల కోసం చోరీలు చేయాలనుకున్నాడు. రైతుల వ్యవసాయ కనెక్సన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్సు ఫార్మర్ల రిపేరీలో తనకున్న అనుభవం దృష్ట్యా ట్రాన్సు ఫార్మర్లలోని రాగి అల్యుమినియం, వైర్లను దొంగలించేందుకు సిద్ధమయ్యాడు. విద్యుత్ బిల్లులు తీసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన చిరంజీవి, పరంధామలను జత చేసుకున్నాడు. వీరితో పాటు పరారీలో ఉన్న వాసు కూడా ముఖ్యుడే. ఇతనిపై కంబదూరు పోలీసు స్టేషన్ లో రౌడీషీట్ కూడా ఉంది. రాఘవేంద్ర, చిరంజీవి, పరంధామల ముఠాతో కలిసి ఇతను మరియు మిగితా నిందితులైన వన్నూరుస్వామి జానీ, ఎర్రిస్వామి లు తోడయ్యారు. ఈ ముగ్గురు కూడా విద్యుత్ శాఖ హెల్పర్లకు సపోర్ట్ వర్కర్లుగా వెళ్లే వారు. విద్యుత్ శాఖ హెల్పర్లకు అయిన వన్నూరుస్వామి జానీ, ఎర్రిస్వామి లు దొంగతనం చేయుటకు అనువైన ప్రేదేశాలను మరియు రాగి వైర్ కలిగిన విధ్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి రాఘవేంద్ర కు చెర వేసే వారు. గత ఏడాది నుండీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలోని వ్యవసాయ తోట్లలో ఉంటున్న విద్యుత్ ట్రాన్సు ఫార్మర్లను టార్గెట్ చేసుకుని ఈ ముఠా సభ్యులు వెళ్లి చోరీలు చేశారు. చోరీల సమయంలో ట్రాన్సు ఫార్మర్ విప్పి అందులో ఉన్న రాగి, అల్యుమినియం వైర్లను సంచుల్లో తరలించడం... విక్రయించేందుకు సులువుగా ఉండేలా వైర్లను ముద్దలుగా చేయించి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో వీరు దాచారు. ఈ చోరీ సొత్తును హైదరాబాద్ లో విక్రయించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులకు ఆ సమాచారం వెళ్లడం... అరెస్టు చేయడం జరిగింది.

ఈ ముఠా పాల్పడిన దొంగతనాలు... నమోదైన కేసులు... ఖ్యాణదుర్గం రూరల్ పి.ఎస్ పరిధిలో 06, పుట్లూరు 04, అనంతపురం రూరల్ 03, మిగతా 3 లో...

ఔత్సాహిక ప్రారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సులు నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

నూతన పరిశ్రమల స్థాపన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమలు చేస్తున్న తరుణంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల శాఖ మరియు ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవాడల ఏర్పాటుకు తీసుకున్న చర్యలు, ప్రగతిఅంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విజన్ ఆంధ్ర ప్రదేశ్ 2047లో నిర్దేశించుకున్న లక్ష్యాలలో పరిశ్రమల స్థాపన పాత్ర కూడా అధికంగా ఉండబోతుందని, అం దువలన జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్లు 67 ,68 ,69 , 70, 71 ,89 విధి విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అలాగే కేంద్రం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో అర్హులైన లబ్ధిదారుల పేర్లను తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతినెల పరిశ్రమల స్థాపనకు సంబంధించి అవగాహన సదస్సులు నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న క్లస్టర్ల యాజమాన్యాలు ఇంక బాగా అభివృద్ధి సౌకర్యాలు పొందడం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిఎంఈజిపి పథకాన్ని నిరుద్యోగ యువత లబ్ధిపొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల స్థాపన కొరకు ప్రస్తుతం లభ్యమవుతున్న భూముల వివరాలను అధికారుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమ్ ఎస్ ఎంఈ పార్కుల స్థాపనకు ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనకై భూ కేటాయింపులు చేపట్టవచ్చునని దీనికే ప్రభుత్వం ద్వారా ప్రత్యేక రాయితీలుకల్పించబడతాయని దీన్ని కూడా రైతులు, భూస్వాములుపెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త, ఆహార ఉత్పత్తి తయారీ, భారీ పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన విధానం, టెక్స్టైల్ పరిశ్రమ, ప్లగ్ అండ్ ప్లే స్థాపనకు సంబంధించిన విధి విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల స్థాపనకు జీవో నెంబర్ 69 కి సంబంధించి పెట్టుబడి రాయితీ 25 నుంచి 35 వరకు ఓసి ,ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ ,మహిళలకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే విద్యుత్ రాయితీ యూనిట్ కి ఒక రూపాయి చొప్పున ఎస్ జి ఎస్ టి అమ్మకం పన్నురాయితీ 5 సంవత్సరాల పాటు రీఎంబెర్స్మెంట్ కూడా తిరిగి చెల్లింపు సౌకర్యమును ప్రభుత్వం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ 5 సంవత్సర కాలంలో పరిశ్రమల స్థాపన మరియు పారిశ్రామిక వాడల ఏర్పాటుకు సంబంధించి లక్ష్య సాధన జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల విస్తరణ అధికారి సంజీవ రాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పుట్టినరోజు వేడుకలు

- అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన, వైద్య శిబిరాలు ఏర్పాటు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు
- తనను అశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎంపీ

ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం , రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, న్యూట్రాన్స్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పుట్టినరోజు వేడుకలు గురువారం అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో రుద్రంపేట శివారు కక్కలపల్లి క్రాస్ రోడ్డు ప్రక్కన ఉన్న ఆర్.కన్వెన్షన్ హాల్‌లో పుట్టినరోజు వేడుకలు, అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎంపి ప్రారంభించి, రక్తదాతను అభినందించి ప్రశం సాపత్రాలను అందజేశారు. అలాగే పుట్టినరోజు సందర్భంగా టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, అంబికా అభిమానులు ఏర్పాటు చేసిన పెద్ద కేకును ఎంపీ కట్ చేశారు. ఈ సందర్భంగా పలు శాఖ ల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అంబికా అభిమానులు, మిత్రులు వేల సంఖ్యలో హాజరై పుష్పగుచ్చంలు, నోట్, వర్క్ బుక్స్ అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతిఒక్కరికి భోజనం, త్రాగునీరు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ...తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాం క్షలు తెలియజేయ డానికి పెద్ద ఎత్తున తరలిరావడం తన జీవితంలో మరుపు రాని రోజుగా భావిస్తున్నానన్నారు. తనపుట్టినరోజు సందర్భంగా అభిమానులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, అదే విధంగా బికెఎస్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. పది మంది డాక్టర్లతో చాలా మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి అందుకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింద న్నారు. వీరికి భవిష్యత్తులో ఆపరేషన్లు అవసరం అయితే అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయిస్తామన్నారు. సమా జంలో ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు

మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ

సహకరి ంచు కుంటూ, సమాజంలో తాను కూడా బాధ్యతగల వ్యక్తిగా భావించి అందరూ ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ఇతరులకు స్ఫూర్తిని ఇచ్చిన వారు అవుతామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను అందరూ కొనసాగిం చాలని కోరారు. తన పుట్టిన రోజు సందర్భంగా వచ్చిన వర్క్, నోట్ పుస్తకాలతో పాటు తాము కూడా ఇంకా మరికొన్ని పుస్త కాలు కొనుగోలు చేసి వాటిని ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థుల కు అందజేస్తా మన్నారు. అభిమానులు ఉత్సా హంతో పెద్ద ఎత్తున తరలి వచ్చి అశీర్వదించి తనను ఉత్సాహపరిచారన్నారు. తనను అశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

22న అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా : అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న జాబ్‌మేళాను ఉదయం 10 గంటలకు ఎంపీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు అనంతపురం ఎంపీ అం బికా లక్ష్మినారాయ ణ తెలిపారు. చిత్తూరు, తిరుపతిలలో అమర రాజా నైపుణ్యాభివృద్ధి కేంద్రం లో ఆపరేటర్లుగా, అప్రెంటీస్‌షిప్ ట్రైనీలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ పాస్,ఫెయిల్ అయిన 18 నుండి 30 ఏళ్ల యువతకు స్టైఫండ్ రూ.12,500 నుండి రూ.13.600 ప్లస్ అలవెన్స్,పర మనెట్ జాబ్ అసిస్టెంట్స్ తర్వాత ట్రైనింగ్‌తో పాటు సిటిసి రూ.22 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతీ ,యువకులు 9000433990, 9000024919లకు ఫోన్ చేసి తమ పేర్ల ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాను జిల్లా కేంద్రంలో రుద్రంపేట నగర శివారులో నేషనల్ హైవే ప్రక్కన ఉన్న ఎంపీ కార్యక్ర మంలో నిర్వహిస్తున్నామని, దీనిని యువత గమనించాలని కోరారు.

విద్యుత్‌ను ఆదా చేద్దాం..భావితరాలకు భరోసానిద్దాం

-అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

ర్యాలీ ప్రారంభిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పాతూరు ట్రాన్స్‌కో కార్యాలయంలో విద్యుత్ పొదుపుపై ఏపిఎస్‌పిడిసి ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఫవర్ ఆఫీస్ నుండి సప్తగిరి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, జిల్లా రెవెన్యూ అధికారి మలోల ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా నిర్వహించిన ర్యాలీని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న జెండా ఊపి ప్రారంభించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ విద్యుత్ పొదుపుపై పలు సూచనలు ఇచ్చారు.ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం, భరోసానిద్దా మని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఫ్యాన్లు, ఏసిలు, లైట్లు అనవసరంగా ఉపయోగించరాదన్నారు. అవసర మైన విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయో గించుకోవాలన్నారు. విద్యుత్‌ను పొదుపు చేయాల ని తెలియచేశారు. అనంతరం డిఆర్ఓ మలోల మాట్లాడుతూ గృహ అవసరాల్లో భాగంగా ఇస్త్రీ పెట్టెలు, ఎలక్ట్రికల్ కుక్కర్లు, ఫ్రిడ్జ్‌లు, ఫ్యాన్లు, ఏసిలు గీజర్లు, వాషింగ్ మిషన్ల వాడకంలో కూడా అనవసర విద్యుత్‌ను వాడకుండా తమ అవసరా లకు మాత్రమే వినియోగించుకుని విద్యుత్‌ను పొదుపు చేయాలని గృహిణిలకు సూచించారు. ఎస్ఇ సంపత్‌కుమార్ మాట్లాడుతూ టివిల వాడే ముందు, వాడిన తరువాత రిమోట్‌తో ఆఫ్ చేయకుండా స్విచ్ ఆఫ్ చేయడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. కంప్యూటర్లు వాడిన తరువాత పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. అలాగే సోలార్ హీటర్‌పై పెట్టుబడి దాదాపు 3 సంవత్సరాలకే తిరిగి వస్తుందని అదే పెట్టుబడితో 20 సంవత్సరాలు జీవితకాలంలో 17 సంవత్స రాలు ఏ ఖర్చు లేకుండా కరెంట్ వినియోగించు కోవచ్చని సూచించారు. వీధిలైట్లు వినియోగించే నగరపాలికసంస్థలు, మున్సిపాలిటీలు, పంచాయ తీలు, కార్యాలయాలు, గృహాల్లో ఎల్ఇడి లైట్లు వినియోగించి విద్యుత్‌ను పొదుపు చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ శాఖ పిలుపు మేరకు ఈ కార్యక్ర మం చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియ ర్ అకౌంట్ అధికారి బాలాజీ వెంకటేష్, సీనియర్ టెక్నికల్ ఇంజనీర్ ప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆపరేషన్ జెవి రమేష్, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కమర్షియల్ రామకృష్ణ, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్-1 చంద్రశేఖర్, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్-2 శ్రీనివాసులు, డిప్యూటి డ్యూటీ ఇంజనీర్ ఈస్ట్ రఘు, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎంఆర్‌టి మేఘరాజు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, స్టాఫ్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు -ఆర్డీఓ వసంత బాబు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి జి వసంత బాబు గారు డివిజన్ పరిధిలోని బ్రహ్మ సముద్రం మండలం, వేపులపర్తి గ్రామం నందు ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నకు హాజరుకావడం జరిగింది. భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుమతి. ఎంపీడీవో నందకిషోర్, అర్ ఐ నాగిరెడ్డి, మండల సర్వర్ సుకర్ణ, వీఆర్వోలు గ్రామ సర్పంచ్ రంగప్ప తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బైరసముద్రం సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో నందకిషోర్

బ్రహ్మసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

రికార్డుల పరిశీలిస్తున్న దృశ్యం

మండలం పరిధిలోని బైరసముద్రం సచివాలయమును ఎంపీడీవో నందకిషోర్ గురువారం తనిఖీ నిర్వహించారు సచివాలయ ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు పరిశీలించిన అనంతరం ప్రజలకు సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను రికార్డులను పరిశీలించారు అనంతరం ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు అనంతరం ప్రభుత్వం నుండి వచ్చిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

మృతి చెందిన మహిళా దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం తీటకల్లు గ్రామస్తురాలు అయినకే అనంతమ్మ వయసు 58 సంవత్సరాలు భర్త కె లోకి రెడ్డి భార్య అనంతమ్మ మధ్యాహ్నం 1:00 సమయంలో ఇంటిలో ఉన్న నీటి కొళాయి కి మోటార్ కు కరెంటు ప్లగ్ ను అమర్చుతూ ప్రమాదవశాత్తు తన ఎడమ చేతితో అర్థ్ వైరును పట్టుకోగా తన అరచేతికి కాలిన గాయమై తన ఎడమచేతి ఐదు వేళ్ళకు కందుడు గాయలై కుప్పకూలినది వెంటనే వైద్యం కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోని పోగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు విషయం తెలుసుకున్న బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం తరలించినట్టు ఎస్సై తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించండి

- రాయలసీమ రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్

కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కృష్ణవేణి

హిందూపురం టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగా హన కల్పించే విధం గా చర్యలు చేపట్టా లని రాయలసీమ రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కృష్ణవేణి అధికారు లకు సూచించారు గురువారం ఆమె హిందూపురంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు అనంతరం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మీద రివ్యూ నిర్వహించి రెవెన్యూ టార్గెట్ల గురించి అడిగి తెలుసుకున్నారు క్షేత్రస్థాయిలో వాహనాల తనిఖీ నిర్వహించి రెవెన్యూ టార్గెట్ ను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు అదేవిధంగా కార్యాలయంలో అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, అధికారులు రాణి, ఉదయ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

అమిత్‌షా వెంటనే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలి లేదంటే అతన్ని వెంటనే భర్తరఫ్ చేయాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కుందుర్పి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో భారతదేశ రాజ్యాంగ నేత శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని భారత హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక బుద్ధితో ఒక్కరు భాష మాటలు మాట్లాడు తూ.. తన సమర్థతను సమర్థించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ, విపక్ష నాయకులు పార్లమెంట్ భవనంలో విమర్శలు చేస్తూ అమిత్‌షా డౌన్‌డౌన్ అని గళం విప్పారు, దాన్ని భారతదేశ ప్రధానమంత్రి మోదీ సమర్థించడం భాష్యం కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు విపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అలాగే అమిత్‌షా వెంటనే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలి లేదంటే అతన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ కెసి వేణుగోపాల్ మనీష్ తివారి దేశం మొత్తం మీద అందరూ ఈ విషయాన్ని ఖండించాలని అలాగే నిరసన వ్యక్త పరచాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు కుందుర్పి మండల కేంద్రంలో మండల కన్వీనర్ గొల్ల బొజ్జప్ప ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని తిప్పేస్వామి ఎర్ర రామాంజినేయులు నిజవల్లి గోపాల్, రామన్న హనుమంతరాయుడు, గొల్ల హనుమంతరాయుడు చిత్తప్ప మహంతపురం తలారి హనుమంతరాయుడు బొట్టు ఆంజినేయులు, తెనగల్లు చిక్కన్న తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

హిందూపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త

చైర్మన్‌కు సమస్యలు వివరిస్తున్న దృశ్యం

హిందూపురం మార్కెట్ కాంప్లెక్స్ లో సమస్యలు ఉన్నాయని మార్కెట్ కమిటీ సభ్యులు గురువారం మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ న్యూ మార్కెట్ కాంప్లెక్స్ ని సందర్శించి అక్కడున్న వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వ్యాపారులకు హామీ ఇచ్చారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కంబదూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న మద్యం పాకెట్లను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామం వద్ద ఓ వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా అరెస్టు చేసినట్లు గురువారం ఎక్సైజ్ సిఐ సునీల్‌కుమార్ మీడియాకు తెలిపారు. నింధితుని వద్ద నుంచి 96 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అదే విధంగా కుందుర్పి గ్రామంలో మహిళల వద్ద నుంచి 120 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారం కే రెవెన్యూ సదస్సులు

డి.హిరేహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్ కుమార్.

అన్నదాతలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపడం జరిగిందని తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. గురువారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురంలో గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచు మల్లికార్జున ఆధ్వర్యంలో ఎంపిడిఓ దాస్ నాయక్ తో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను భూ యజమానుల ద్వారా తెలుసుకొని బాధిత రైతులు అందించిన అర్జీల మేరకు క్షేత్రస్థాయలో పరిశీలించి సమస్యను పరిశీలించడం జరుగుతుందని ఆయన సూచించారు. గత ప్రభుత్వం రూపొందించిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని దీని విషయమై అన్నదాతలు దిగులు చెందాల్సిన అవసరం లేదని వమీ సమస్యలను సదస్సులో అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ రైతులకు పిలుపునిచ్చారు. 2025 సంవత్సరం జనవరిమాసంనుండి తిరిగి సర్వేప్రారంభం కానుందని డి.హిరేహాళ్ మండల పరిధిలో మరి ఐదు పంచాయితీల్లోని రెవెన్యూ గ్రామాల్లో భూ రీ సర్వే చేయాల్సి ఉందని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందిన వెంటనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని ఆయన సదుస్యలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో 20 మంది తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించి ప్రభుత్వంద్వారా అందే పక్కా ఇళ్లు నిర్మాణం కు చేయుతనిచ్చి ఆదుకోవాలని కోరగా అందుకు స్పందించి తహసీల్దార్ తమ సిబ్బందిని పంపి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని సర్వే చేయించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దిగువ ప్రాంతంలో ఓఎంపి, బిఐఓపి ఇసుప గనుల యజమానులు ఏపిఐఐసీ ద్వారా కొనుగోలు చేసిన భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన దళిత, వెనుకబడిన కుటుంబాలకు 1980లో ప్రభుత్వం అసైన్డ్ భూములకు మంజూరు చేసిందని ఆ భూములను మైనింగ్ కార్యకలాపాల నిమిత్తం ఓఎంసీ, బిఐఓపి ఇసుప గనుల యజమానులు 2005లో రైతుల నుండి అతి తక్కువ ధరకే కొనుగోలు చేయండం జరిగిందని వినతిపత్రంలో భాధితులు పేర్కొన్నారు. ఈవిసయం నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, మీగ్రామంలో పెద్దఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తామని భూములు కోల్పోయిన రైతుకుటుంబాలకు ఉద్యోగం, గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి ఎకరాకు లక్ష, రెండు అక్షలు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారు వాపోయారు. అప్పటి ప్రభుత్వం పేదల భూములు తమ ఆధీనంలోకి తీసుకొని దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్న,ఈప్రాంతంలో ఎలాంటిపరిశ్రమ ఏర్పాటుచేయలేదని ఇక ఏర్పాటు చేసే పరిస్థితికూడాలేదని బాధితరైతులువినతిపత్రంలోసూచించారు. భూములు కోల్పోయిన రైతులు, దళితులు బతుకు తెరువు లేక ఉపాధి కోసం పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రానికి వలస వెళ్ళి వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి రైతుల పక్షాన నిలిచి ఏపీఐఐసీ ద్వారా అప్పట్లో సేకరించిన 365 ఎకరాల అసైన్డ్ భూములను తిరిగి రైతుల కు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విసయం ప్రభత్వం దృష్టికి తీసుకెళ్ళాలని బాధిత రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. వవినతిపత్రం సమర్పించిన వారిలో బాధిత రైతులతో పాటు మాజీ సర్పంచ్ సత్యప్ప గారి వెంకటేశులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బించె బసప్ప, బెళగల్ బసవరాజ్, నాగేంద్ర, హులిగప్ప, ఉన్నారు.

తహసీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న ఓబుళాపురం తెదేపా నాయకులు.

డేనేకల్లు గ్రామంలో రెవెన్యూ సదస్సు

రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని డేనేకల్లు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు పట్టాదారుపాసుపుస్తకాల్లో పేరు మార్పు, భూ విస్తీర్ణం తేడాలు, భూమి కొలతల్లో తేడాలు సర్వే నెంబర్లలో మార్పులు, తదితర సమస్యలపై ఇచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ పి.వెంకటస్వామి, మండల తహశీల్దార్ సునీతబాయి. సర్పంచు యర్రమ్మ, జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు, రీ సర్వే డిటి వేంకటేశ్వరప్రసాద్, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యులేషన్ నిర్మాణంకు సర్వే

డి.హీరేహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

పర్యులేషన్ ట్యాంకు నిర్మాణంకు సర్వే నిర్వహిస్తున్న దృశ్యం.

పర్యులేషన్ ట్యాంకు నిర్మాణంతో అన్నదాతలకు, ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కలుగుతాయని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రం సమీపంలోని హెచ్.సిద్దాపురంకు వెళ్లే రహదారి ప్రక్కన గవిసిద్దేశ్వర వాగుకు పర్యులేషన్ ట్యాంక్ నిర్మాణంకు కన్సల్టెంట్ ఇంజనీర్లు సాటిలైట్ సర్వే నిర్వహించారు. ఈ నేపథ్యంలో నాగళ్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామం సందర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు డిపిఆర్ పనుల తయారీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర సీఎం ఆదేశాల మేరకు కన్సల్టెంట్లు పర్యులేషన్ ట్యాంకు నిర్మాణం డిపిఆర్ తయారీలో నిమగ్నమయ్యారు.

కోడిపల్లిలో రెవెన్యూ గ్రామసదస్సు

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సదస్సులో తహశీల్దార్ మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని కోడిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ భూములకు సంబంధించి అన్ని పత్రాలను జతచేసి అర్జీ రూపంలో రెవెన్యూ సదస్సులో అధికారులకు అందిస్తే త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, విఆర్ఓ మూర్తి, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నప్రసాదం వితరణ

కణేకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అన్నదానం చేస్తున్న దృశ్యం...

పట్టణంలోని చెరువుకట్ట వద్ద వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నందు మాల ధరించిన అయ్యప్ప భక్తులకు గురువారం రామనగర్‌కు చెందిన తిమ్మలాపురం చంద్ర వారి కుటుంబ సభ్యులు మరియు బ్యాంకు కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులతో అన్నదానం నిర్వహించినట్లు శ్రీ అయ్యప్పస్వామి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపాప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ మాట్లాడుతూ ఈ అన్నదానంకు ఒక్కసారి రూ.10,116 కమిటి వారికి ఇచ్చినచో ప్రతి సంవత్సరం ఒక రోజు వారి పేరుమీదు శ్రీ అయ్యప్పస్వామివారికి వివిధ అభిషేకాలు, అన్నప్రసాదం, అభిషేకం గావించి మాల ధారణ చేసిన స్వాములకు అన్నప్రసాదం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అన్నప్రసాద వితరణ ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు 41రోజుల పాటు ప్రతి రోజు దాదాపు 150మందికి అన్నప్రసాదం వితరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ అన్నప్రసాద వితరణకు రూ.10,116, శాశ్వత అన్నవితరణ మరియు బియ్యం ఇచ్చి స్వామివారి అన్న ప్రసాదంకు సహకరించాలని కోరారు.

ఘనంగా జేసీఎం చర్చి పదవ వార్షికోత్సవం

రాయదుర్గం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

వేడుకలు జరుపుకొంటున్న క్రైస్తవులు దృశ్యం.

పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న టాన్జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ (జే సీ ఎం) మహిమ గత చర్చిలో పదవ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన జరుగబోయే క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ వేడుకలకు హాజరై దేవుని ఆశీర్వాదాలు పొందుకోవాలని దైవసేవకులు సొలోమాను హంపన్న పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యప్రసంగికులుగా సాముయేలా రవి(బళ్ళారి), పాస్టర్ బాబు(తిరుపతి), పాసన్టర్ డేవిడ్(అనంతపురం) విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారన్నారు. ఈ సందర్భంగా చర్చిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై మండిపడ్డ దళిత సంఘాలు

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

దేశ హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై ప్రజా, దళిత సంఘాలు మండిపడ్డాయి. పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శాసన నిర్మాణాలు చేసే బాధ్యతలో వుండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరుస్తూ మాట్లాడడం హేయమైనచర్యన్నారు. ఆయన తీరు చూస్తుంటే రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాద రంగాన్ని అమలు చేసేలా కుట్ర పన్నుతున్నారన్నారు. అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే దళిత, ప్రజా సంఘాల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్, నాయకులు భీమలింగ, సంచారజాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి జగ్గలి రమేష్, పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, నాయకులు మస్తానయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రబిలో సాగు చేసిన పంటలకు ఇన్సురెన్స్ చేయించుకోండి

- రైతులకు వ్యవసాయ అధికారి ముస్తఫా సూచన

ధర్మవరం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ముస్తఫా

మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామ రైతు సేవా కేంద్రంలో రబి సీజన్‌కు సంబంధించిన పంటలకు క్రాప్ ఇన్సురెన్స్ ప్రీమియం చెల్లించి, మీ సేవా కేంద్రం లేదా కస్టమర్ సర్వీస్‌సెంటర్‌లో ఇన్సురెన్స్ చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ముస్తఫా రైతులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పంటల వారీగా వివరాలు తెలుపుతూ వేరుశనగ-480 రూపాయలు ఎకరాకు, వరి-638, మామిడి 1800, అంతేకాకుండా టమోటా-1600, చెల్లించి ఇన్సురెన్స్ చేయించుకోవాలని, డిసెంబర్ 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే కంది పంటను పరిశీలించి నల్లి కోసం మెజిస్టర్ 1.5 గ్రా/లీటర్ నీటికి స్ప్రెయింగ్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాఘవరెడ్డి, అజయ్ స్కూల్ చైర్మన్, సీళ్ల ఆనంద్, గోవిందరెడ్డి, జయచంద్రారెడ్డి, చెంద్రాయుడు, విహెచ్ఏ భార్గవ్, ఏఐసి ఇన్సురెన్స్ కంపెనీ ప్రతినిధులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27 నాటికి భూముల మార్కెట్ విలువల ప్రక్రియ పూర్తి చేయండి

- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 19, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ ద్వారా జారీ చేసిన మార్కెటింగ్ విలువ పథకం మరియు మార్గదర్శకాల నియమావళి 1998 లోని రూల్ 4 (2) ప్రకారం భూముల మార్కెట్ విలువలను జాగ్రత్తగా పరిశీలించి ఈనెల 27 నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో మార్కెట్ విలువల సవరణ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఉమ్మడి జిల్లాల అధికారి విజయలక్ష్మి, జిల్లా రిజిస్టారర్ కృష్ణకుమారి, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, సబ్ రిజిస్టర్లు సంబంధిత మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఇటీవల కాలంలో వెలువడిన ఉత్తర్వుల మేరకు భూములు స్థలాల మార్కెట్ విలువలు పెంపుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందువల్ల పెంచిన మార్కెట్ విలువలను ప్రజలకు తెలిసే విధంగా రిజిస్ట్రేషన్ శాఖ వారి వెబ్ సైట్ సమాచారం కోసం https://registration .ap.gov.in/igrs లో మరియు ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులలో ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం ఫోన్ నెంబర్లను కూడా నోటీస్ బోర్డ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన భూముల విలువలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 24లోపు ప్రజలు తెలియజేసుకొవచ్చునని, అలాగే వచ్చిన అభ్యంతరాలు అంశాలపై డిసెంబర్ 27న విలువల స్వర్ణ కమిటీలో చర్చించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆమోదం పొంది పెంచబడిన భూములకు సంబంధించి 2025 జనవరి 1, నుండి అమలులోకి రావడం జరుగుతుందన్నారు. మార్కెట్ వాల్యూ సవరించిన సమాచారాన్ని (సిఎఆర్‌డి) ద్వారా డిపార్ట్మెంటల్ వెబ్సైట్లో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత

-మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా

గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న దృశ్యం

నేటి సమాజంలో విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తే వారి మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తాయని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. పిఎం శ్రీకేంద్రీయ విద్యాలయంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లికాసాబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ రీజనల్ స్థాయిలో విద్యాపరంగా మంచి ప్రగతిని సాధించిన విద్యాలయంగా పేరు రావడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు. విద్యార్థులు గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మేనేజర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఒకే భవనంలో అంగన్‌వాడీ కేంద్రం, పోస్టాఫీస్..!

-గ్రామ పంచాయతీ పాత భవనంలో నిర్వహణ

-పక్కనే బావి ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదం

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

గ్రామంలోని పాత పంచాయతీ కార్యాలయం

ఒకే గదిలో బీపీఎం విధులు నిర్వహిస్తుండగా అదే గదిలో అంగన్‌వాడీ పిల్లలకు అక్షరాలు బోధిస్తున్న కార్యకర్త, సహాయకురాల

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఈ.కుళ్లాయిస్వామి ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనంతపురం జిల్లాకుచెందిన ఈ.కుళ్లాయిస్వామిని విజయవాడ లోని రాష్ట్ర సమావేశంలో నిన్నటి రోజు ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. విద్యా ప్రైవేటీకరణ కార్పోరేటీకరణ కాషాయీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు శ్రీకారం చుడతానని తెలిపారు. ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చిన ఆ హామీలు నెరవేర్చేందుకు విద్యార్థి ఉద్యమంతో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిరక్షణ కోసం పోరాడుతామని తెలిపారు. పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్‌లో స్కూల్ స్థాయిలో చేరి నేడు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైనాను అని తెలిపారు. భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారు. నా ఎన్నికకు సహకరించిన సిపిఐ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.కుళ్లాయిస్వామి

క్రికెట్ టోర్నమెంట్‌లో ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ 144 పరుగుల తేడాతో గెలుపు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

యస్‌వి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కేయూనివర్సిటీ అంతర్ కళాశాల జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో నిర్వహించడం జరిగింది. మొదటి మ్యాచ్ బ్లూమూన్ డిసి కదిరి, శ్రీవివేకానంద డిగ్రీ కాలేజీ ఏటీపీ మధ్య జరిగిన పోరులో బ్లూమూన్ డిసి కదిరి 251/7 (20 ఓవర్స్), సాయి ప్రణీత్ 162 పరుగులు, శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీ 71/10(8.4ఓవర్స్), మని 36 పరుగులు, బ్లూమూన్ డిసి కదిరి 180 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ ఎస్ఎస్‌బిఎన్, యస్వీ డిగ్రీ కళాశాల ఏటిపి మధ్య జరిగిన పోరులో ఎస్ఎస్‌బిఎన్ 252/2 (20 ఓవర్స్), అర్జున్ టెండూల్కర్ 150 పరుగులు, జయకృష్ణ 54 పరుగులు, యస్వీ డిగ్రీ కళాశాల 108/10(7.3 ఓవర్స్), లోహిత్ 22 పరుగులు, మహేష్ 24 పరుగులు, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ 144 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో డా.ఇ.రమేష్‌బాబు రిజిస్ట్రార్ ఎస్.కె.విశ్వవిద్యాలయం అనంతపురం, కన్వీనర్ డా.బి.జెస్సీ సెక్రెటరీ స్పోర్ట్స్, కళాశాల చైర్మన్ సి.సోమశేఖర్‌రెడ్డి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధండ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ డా.ఎన్ఎవి.ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.శ్రీనివాసులు నాయక్, వివిధ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు శ్రీరామ్, ప్రసాద్ క్రికెట్ క్రీడాకారులు, వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

మాంటిస్సోరిచే ఇంధన పొదుపుకై సత్సంకల్పం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి స్మార్ట్ పాఠశాలలో స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్, ఇంధన శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు 7, 8, 9 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం విద్యుత్ కార్యాలయం కె.సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనమం దరమూ ఇంధనం పొదుపు చేసి, భావితరాలకు వెలుగు నివ్వాలనే సత్సంకల్పంతో, విద్యుత్తు వంటి వనరులను ముందుచూపుతో జాగ్రత్తగా వినియోగించాలని తెలియజేశారు. ఈ పోటీలలో విద్యార్థులు ఇంధన పొదుపుకై తీసుకోవాల్సిన చర్యలు, చిట్కాలు తమ మాటల్లో స్పష్టంగా వ్యక్తపరిచారు. వ్యాసరచన పోటీలలో 9వ తరగతి విద్యార్థులు ప్రసన్న ప్రథమ స్థానంలో, గీతిక ద్వితీయ స్థానంలో నిలువగా, 8వ తరగతి విద్యార్థి బి.భువన్ తృతీయ స్థానంలో నిలిచారు. వక్తృత్వ పోటీలలో 8వ తరగతి విద్యార్థులు టి.శివప్రజ్ఞ ప్రథమ స్థానంలో ఎస్ఎండి షాహిద్ ద్వితీయ స్థానంలో 7వ తరగతి విద్యార్థి ఎం.రితేష్, తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ముఖ్య అతిథి సంపత్ కుమార్, బహుమతి ప్రధానం చేశారు. కార్యాక్రమంలో ఈఈజెయు రమేష్, ఎడిసి రామకృష్ణ, శ్రీనివాసులు, ఎఎల్‌సి బి.ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి కె.మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల ప్రతినిధులు

ప్రతికా ప్రచురణార్థం ప్రశ్నపత్రాలు స్కూల్ పాయింట్‌కి చేర్చాలి ఏపిటిఎఫ్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

.ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్తూ యాక్సిడెంట్‌కు గురై సంభవించిన పూతలపట్టు ఉపాధ్యాయులు సిద్దయ్య శెట్టి ఆకస్మిక మరణం పట్ల ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి మరణంపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఎఎం-1 ప్రశ్నపత్రాలు ఎక్కడో ఎవరి నిర్లక్ష్యం వల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయితే ఆ శిక్ష మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వేలాది మంది ఉపాధ్యాయులకు విధించి అసౌకర్యానికి గురి చేయడం సమంజసం క ఆదని గతంలో కూడా ఇలాంటి సంఘటనల పట్ల ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ప్రభుత్వ దృష్టికి తసీఉకువచ్చి విధి విధానాలు మార్చమని ప్రాతినిధ్యం వహించినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలా అనేకసార్లు పరీక్ష పేపర్లు పాఠ్యపుస్తకాలను పాఠశాలకు చేర్చడం కొరకు 30 నుంచి 40 కిలోమీటర్లు ప్రయాణించి వాటిని తీసుకొని టైం లోగా చేరుకోవాలని తపనతో ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలకు భయపడి అనేక మంది ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందన్నారు. కావున ప్రభుత్వం వారే పాయింట్లకు చేర్చాలని కోరారు. ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర ఇశ బి.నరసిం హులు డిమాండ్ చేశారు.

మాజీ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు

జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష

జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి..ఎంపి

బి.కెసముద్రంలో ఎంపి జన్మదిన వేడుకలు - అంబిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

బుక్కరాయసముద్రం, డిశంబర్ 19 ప్రభాతవార్త

గ్రామీణ పేదప్రజలకు మెరుగైయిన వైద్యం అందించాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడిదగ్గర ఎంపి జన్మదిన సందర్భంగ అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగ వైద్యశిబిరంని ఆర్గనైజర్ శింగనమల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బోయ నరేష్,బోయ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎంపి జన్మదిన సందర్భంగ అంబికా టీమ్ సభ్యలు కేక్ కటౌచేసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ వైద్యశిబిరానికి ముఖ్య అథితులుగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ పేదప్రజలు అనారోగ్యంతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రతిఒక్కరికి మెరుగైయన వైద్యం అందించుటకోసం ఎంతో ఖర్చుతోకూ డుకున్న వైద్యపరిక్షలను ప్రజలకు అందుబాటులో వైద్యశిబిరంద్వార అందించడం జరుగుతు ందన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇందులో ఉచితంగ 2డి ఎకో,ఈసీజి,ఎన్.ఎస్.టి టెస్ట్,పాప్‌స్మియర్ పరీక్ష తోపాటు జి.ఆర్.బిఎస్,బిపి తోపాటు ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులు నుండి గుండె జబ్బులు గైనకాలజీ,కంటి చికిత్సలు,జనరల్ మెడిసిన్,చెవి ,ముక్క, గొంతు, ఆర్థోపెడిక్,జనరల్ సర్జరీ,చిన్నపిల్లల విభాగ వైద్య సేవలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల కన్వీనర్ అశోకుమార్, మాజి సర్పంచు ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ,కేశన్న, శింగనమల నియోజకవర్గం బిసీ సంఘం అధ్యక్షులు బోయ నరేష్,బోయ సురేష్, ఓబుల పతి ,రవీంద్ర, మనేరికొండమ్మ,జనసేన మండల కన్వీనర్ ఎర్రిస్వామి,సాకే మునేంద్ర,సాకే ముని,ఎర్రిస్వామి,జిరాక్స్,సాయి,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో మాట్లడుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,

అంబికా పౌండేషన్ సభ్యలతో ఎంపి

నిధుల దుర్వినియోగంపై విచారణ

- నివేదికను కలెక్టర్‌కు అందిస్తాం
- జడ్పి ఇన్‌చార్జ్ సిఈఓ వెంకట సుబ్బయ్య

అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

జిల్లాలోని యాడికి ఎంపిడిఓ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఇన్‌చార్జ్ జడ్పి సిఇఓ వెంకట సుబ్బయ్య సంబంధిత అధికారులను విచారించారు. జడ్పి కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో యాడికి కార్యాలయంలో గతంలోపని చేసిన అధికారులను ఆయన విచారించారు. యాడికి ఎంపిడిఓ కార్యాలయంలో 2019 నుంచి 2023 వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదులు అందగా గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి విచారణ నిర్వహించారు. డిఎల్‌డిఓ నివేదికను ఇన్‌చార్జ్ జడ్పి సిఇఓకు అందించారు. డిఎల్‌డిఓ అందించిన నివేదిక మేరకు ఇన్‌చార్జ్ జడ్పి సిఇఓ వెంకట సుబ్బయ్య బాధ్యులైన అధికారులను గురువారం తన ఛాంబర్‌లో విచారించారు. ఈ సందర్భంగా వారు అందించిన వివరణను అందించిన రికార్డులను ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేసి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఇన్‌చార్జ్ సిఇఓ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు.

ఈనెల 23, 24 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలు

- జిల్లా మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ..

అనంతపురం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరంలో ఈనెల 23 24 తేదీల్లో జరుగుతున్న సిపిఎం పార్టీ 14వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నేడు నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంస్థానిక ఆర్ట్స్ కాలేజ్ ఆటో స్టాండ్ దగ్గర గోడపత్రికలు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పార్టీ 14వ జిల్లా మహాసభలు అనంతపురం నగరంలోఈనెల 23,24, తేదీలలో రెండు రోజులు పాటు గుత్తి రోడ్డు లోగల ఎన్.ఎస్.గ్రాండ్ లో జరుగుతున్నాయన్నారు.ఈ మహాసభల సందర్భంగా వేలాది మందితో నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా, సిపియం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు హాజరవుతున్నారని, నగర ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.వి.నాయుడు,వెంకటనారాయణ,నగర కార్యదర్శివర్గ సభ్యులు, గోపాల్, కమిటీ సభ్యులు,ఎన్డీఆర్ శ్రీనివాసులు, ఏటీఎం నాగరాజు, వెంకటేష్, లతీఫ్, ఆటో యూనియన్ నాయకులు ఆజాం, నాగరాజు,భాస్కర్, మక్బుల్ భాష, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ శ్రీషేక్ అబ్దుల్‌ను కలిసిన ఏపి స్టేట్ ముతవల్లి అధ్యక్షులు కె.ఎం.షకిల్‌షఫి



రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ శ్రీషేక్ అబ్దుల్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న దృశ్యం



సమస్యలను వివరిస్తున్న ఏపి స్టేట్ ముతవల్లి అధ్యక్షులు కె.ఎం.షకిల్‌షఫి

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడ నగరంలోని ఏపి స్టేట్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ని వారి కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్రముతవల్లి అధ్యక్షులు అల్ హజ్ కె.ఎం.షకిల్ షఫీ, ఇతర ముతవల్లిలు, ముస్లిం మత పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో ముస్లిం పెద్దలు ప్రత్యేకంగా పలు సమస్యలను ప్రస్తావించగా చైర్మన్ సమాధానాలు ఇచ్చి ఆశ్చర్య చకితులను చేశారు. ముతవల్లిలు ముఖ్యంగా జిల్లాలలో ఆదాయ వనరులు పెంచే విధంగా చేసే ప్రణాళికలు, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం వంటి అనేక విషయాలపై చర్చించారు. రాష్ట్ర చైర్మన్ అజీజ్ తనదైన శైలిలో అందరికీ న్యాయం చేస్తానని, అందరినీ కలుపుకొని పోతానని చెప్పడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, పి.ఫరూఖ్, షరీఫ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పుడా చైర్మన్ పీఠం ఎవరికో..?

మొదటిపేజి తరువాయి... నేతగా అధిష్టానం వద్ద మంచి గుర్తింపు ఉంది. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఈయన భార్య బోయ రాములమ్మ కూడా 2006లో పుట్టపర్తి ఎంపీపీగా పనిచేశారు. 1994లో టిడిపి బీసీ సెల్ ప్రెసిడెంట్ గాను, దశబ్ద కాలం పాటు పుట్టపర్తి టిడిపి టౌన్ కన్వీనర్ గా ఆయన పార్టీకి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సాధికారతకమిటీ అధ్యక్షులు గా కొనసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వివిధ సందర్భాల్లో ఆయనపై పలు అక్రమ కేసులు నమోదయ్యాయి. అయినా ఎంతో ధైర్యంతో ప్రారంభం నుంచి ఇప్పటిదాకా ఆయన తెలుగుదేశం పార్టీ జెండాను విడువలేదు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లోను క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. పార్టీకి టీసీలే వెన్నెముకగా భావించే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈసారి పుడా చైర్మన్ పదవిని తప్పకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలకే కట్టబెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. చైర్మన్ రేస్ లో బోయ రామాంజనేయులుతో పాటు బీసీ సామాజిక వర్గానికే చెందిన సామకోటి ఆదినారాయణ, పలువురు బీసీ నేతలు ఈ పదవి కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్ లక్ష్మణ్ సోదరులు, కమ్మవారిపల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గూడూరు ఓబులేసు, ఊరువాకిలి సురేష్, మరికొందరు రేస్ లో ఉన్నారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులు తమకు ఉన్నాయంటే... తమకు ఉన్నాయంటూ నేతలు ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు ఎవరిపై ఉంటాయో, పుడా చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు పుట్టీనరోజు శుభాకాంక్షలు తెలిపిన శిరిశాల రాంబాబు

ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఆయురారోగ్యాలతో జీవించాలి.

అనంతపురం రూరల్, డిసెంబర్19 ప్రభాతవార్త:

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని అనంత పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు తెలిపారు. గురువారం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పుట్టీనరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బందు మిత్రుల,నా య కుల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. ఎంపి పుట్టీన రోజు సందర్భంగా ఆయన నివాసంలో అనంత పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత పార్లమెంట్‌లని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి ఎంపిగా ఆయన ఎంతో కృషి చేయడం జరుగుతు దన్నారు.ఎంపి అంబికా లక్ష్మీనారాయణ నూరేళ్ళు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న శిరిశాల రాంబాబు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముడు సిట్టింగ్ ధ్యాన శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్‌లో ఉన్న సాయి విజ్ఞాన పాఠశాలలో హార్ట్ ఫుల్ ధ్యాన కేంద్రం వారిచే 10వ తరగతి విద్యార్థులకు 3 సిట్టింగ్‌ల క్లాసులు జరపబడినవి ఇందులో భాగంగా ధ్యాన బోధకులు అయినటువంటి సంధ్యారాణి డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథ్స్, ఆర్‌టిడి సత్యవతి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ధ్యాన కేంద్రం నుంచి విచ్చేసి 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడి ఎలా అధిగమించాలి, రిలాక్సేషన్ కార్యక్రమం, ధ్యానం, సమాజం పట్ల వాళ్ల బాధ్యత భోదించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు ఎంపిఎస్ శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకి చదువుతోపాటు ఇలాంటి వ్యక్తిత్వం ఎదుగుదల కార్యక్రమం పెట్టినందుకు తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా జరిగిన గురు సన్మాన సభ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డులో శ్రీచైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఘనంగా జరిగిన గురువుల సన్మాన సభ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టి.సి.వరుణ్ చక్రవర్తి అహుడా చైర్మన్ (అనంతపురం, హిందూపురం), ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టిసి.వరుణ్ చక్రవర్తి మాట్లా డుతూ.. నేడు ఉపాధ్యాయులు లేకుంటే ఏ రంగం అభివృద్ధి చెందిందని సంస్కృతంలో అనగా చీకటి, అనగా వెలుతురుఅని అర్థం, అనగా గురువు అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి బ్రహ్మ విద్య అనే ప్రకాశాన్ని అందిం చేవాడు అని అర్థం. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అని తల్లిదండ్రులు పిల్లలను కని పెంచడం వరకే బాధ్యత కానీ ఆ పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పి దేశానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా తీర్చి దిద్దగలిగే సత్తా ఒక గురువుకి మాత్రమే ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, అకాడమిక్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, ఇర్షాద్, తిరుమలేష్, నాగభూషణం డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్స్, డీన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ చక్రవర్తి ఏజిఎం సుబ్బారెడ్డి

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ ఆర్‌సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి కలిసి ము దస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి

'ట్రాన్స్‌ఫార్మర్' దొంగల అరెస్టు

మొదటిపేజి తరువాయి... కంబదూరు 03, రాప్తాడు03, చిలమత్తూరు 02, ఇటుకలప్ప02, తాడిపత్రి రూరల్ 02, విడపనకల్లు 02, యాడికి 02, బుక్కరాయసముద్రం02, గార్లదిన్నె01, కుందిర్పి01. .... వీరి లో రాఘవేంద్ర08 కేసులు, వాసు03 కేసులు మరియు యెర్రిస్వామి02 కేసులు, పాత కేసు లలో ముద్దాయిలు గా ఉన్నారు.

విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా... రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ,శిశి గారు ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం అడిషనల్ ఎశిశి శ్రీ దీజు.రమణ మూర్తి గారి పర్యవేక్షణ లో, అనంతపురము సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబు ల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వేశారు. పక్కారాబడిన సమాచారంతో ఈ సి.ఐ ల ఆధ్వర్యంలో సిసిఎస్ హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్రశేఖర్, శ్రీధర్ ఫణి, శ్రీనివాసులు, నరసింహులు, వెంగప్ప... కానిస్టేబుళ్లు రంజిత్ కుమార్, బాలకృష్ణ, షామీర్ లు మరియు అనంతపురం రూరల్ హెడ్ కానిస్టేబుళ్లు గిరిబాబు, ప్రసాద్, కానిస్టేబుళ్లు రాజు, శివయ్య, ప్రసాద్, పాండవ, అనిల్ కుమార్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో దాచిన రాగి, అల్యుమినియం వైర్లను స్వాధీనం చేసుకున్నారు. రైతులను ఇబ్బందిపెడుతున్న ఈ అంతర్ జిల్లా దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురం సిసిఎస్ సి.ఐ ఇస్మాయిల్ మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబు ల బృందాలను జిల్లా ఎస్పీ అభినందించారు.

వచ్చిన ప్రతి అర్జీలోని సమస్యలను పరిస్కరిస్తాం - తహశీల్దారు బ్రహ్మయ్య

మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎస్ఐ శరత్‌చంద్రలు హాజరయ్యారు. ఈ సంద

మున్సిపాలిటీలో మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి..! ఎమ్మెల్యే రాజు

- ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు, ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త,

మడకశిర మున్సిపాలిటీలో మంచినీటి, డ్రైనేజీ, విద్యుత్ దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాల ని ఎమ్మెల్యే రాజు తెలిపారు.పట్టణ లోని మున్సి పాలిటీ పరిధిలో నెలకొన్ని మంచినీటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. గురువారం మడకశిర పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మున్సిపాలిటీ సమస్యలపై మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లా డుతూ: రేపటి నుంచి రెండు రోజుల పాటు మున్సిపాలిటీలోని 60మంది ఉద్యోగలతో కలిసి ఉదయం 7:30 నుంచి 12గంటల వరకు నేను వార్డుల్లో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ప్రణాళికా బద్ధంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లోనూ నీటి సమస్య ఉందని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. 10 నుంచి 15రోజులకు ఒకసారి మంచినీరు వస్తోందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పట్టణంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని, వీధులు శుభ్రంగా ఉండడంలేదనే ఫిర్యా దులు ప్రజల నుండి వస్తున్నాయన్నారు. పారిశుధ్య పనులకు అధికారులు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి, తక్షణమే పారిశుధ్య పనులను చేపట్టాల న్నారు. సంబంధిత అధికారులు సకాలంలో ప్రజల సమస్యల పై స్పందించకుంటే శాఖాపర మైన చర్యలు ఎదుర్కోక తప్పదనా న్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. వాటిని త్వరితగ తిన పరిష్కరించాలన్నారు. ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు, అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మె ల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, సత్య సాయి జిల్లా మైనార్టీ నాయకుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ .కౌన్సిలర్లు నరసింహా రాజు, ఉమా శంకర్ ఖిశ్రీనివాసులు, సీనప్ప, మేఘన రమేష్, నాయక్, మున్సిపల్ ఏఈ మురళి, సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,

వృత్తి కంటే ప్రవృత్తి పైనే మోజు...!

విలువలు గాలికి వదిలిన గురువులు - చిట్టీలు, రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలలో అయ్యవార్లు బిజీ

హిందూపురం టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఒకప్పుడు బతకలేని బడిపంతులు అనేవాళ్ళు. ఆనాడు గురువులంటే చేతులెత్తి నమస్కరించే అంత గొప్పతనం గురువులలో ఉండేది. సమాజంలో ఎంతో ఉన్నతమైన గౌరవ విధులు రాను రాను పలచబడుతున్నాయి. ఆనాటి ఉపాధ్యాయులు వృత్తినే పరమావధిగా భావించేవారు ప్రస్తుతం కొందరు గురువులు విలువలు గాలికి వదిలి వృత్తిని పక్కన పెట్టి ప్రవృత్తిపై మోజు పెంచుకుంటున్నారు. ఇందుకు ఉదాహరణ పరిగి మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ మొహమ్మద్ షఫీఉల్లా స్టాక్ మార్కెట్ వ్యాపారం మొదలుపెట్టి అనంతపురం పట్టణంలో పలువురి వద్ద నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి వారికి తిరిగి ఇవ్వక పోవడంతో వారికి అనుమానం వచ్చింది. దీంతో బాధితులు అనంతపురం జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా స్టాక్ మార్కెట్ పేరుతో ఉపాధ్యాయుడు కోట్ల రూపాయలకు టోకార పెట్టినట్లు గుర్తించారు దీంతో నాలగవ పట్టణ పోలీసులు దర్యాప్తు నివేదికను సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారికి పంపగా మరోసారి విద్యాశాఖ అధికారి విచారణ చేపట్టి ఉపాధ్యాయుడు ప్రవృత్తిలో మునిగి తేలడమే కాకుండా పలువురికి స్టాక్ మార్కెట్ పేరుతో మోసం చేశారని నిర్ధారణ చేసుకొని సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతే కాకుండా గతంలో హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు పాఠశాలలో హెచ్చేం టీసీ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసి సస్పెండ్ అయిన విషయం కూడా తెలిసిందే

ఇలా వృత్తిని వదిలి ప్రవృత్తి మోజులో పడిన ఉపాధ్యాయులు హిందూపురం పట్టణ, మండల వ్యాప్తంగా అధిక శాతం మందే ఉన్నారు, అన్నది బహిరంగ రహస్యం చిట్టీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, వడ్డీ వ్యాపారం, బిల్డర్స్‌గా, అవతారమేత్తారు ఉపాధ్యా యులు తమ స్వలాభం కోసం పాకులాడుతున్నారే తప్ప విద్యార్థుల భవిష్య త్తు గురించి ఆలోచించడం లేదు అన్నది వాస్తవం. అదే వారి సొంత పిల్లలను అయితే ఇలాగే వదిలేస్తారా అన్న ప్రశ్నలు పలువు రిలో రేకెత్తిస్తున్నాయి. పని వేళల్లో ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో గడుపుతున్నారు. గతంలో ఉపాధ్యాయులకు మా న్యువల్ అటెండెన్స్ ఉన్నప్పుడు సొంత వ్యాపారాలకు సమయం వెచ్చించేందుకు పాఠశాలలకు ఉద యం ఆలస్యంగా వెళ్లడం సాయంత్రం తొందరగా వచ్చేసే వాళ్ళ అయి తే వీళ్ళ నిర్వాకం చూసి ప్రభుత్వాలు కొన్నేళ్ల కిందట ఫేస్ రికగ్నేషన్ తీసుకొ చ్చారు అయినప్పటికీ గురువుల తీరు మారలేదు ఉదయం పాఠశాలలకు వెళ్లి అటెండెన్స్ వేయడం తిరిగి వచ్చేసి వ్యాపా రాలు చూసుకుంటూ సాయ ంత్రం వెళ్లి మళ్లీ అటెండెన్స్ వేయడం ఇలా ఏదో ఒక దొడ్డి దారిన కొందరు ఉపాధ్యాయులు విధులకు ప్రతిరోజు దుమ్మా కొడుతున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల పోటీ తీవ్రంగా ఉండడంతో ప్రభుత్వ బడులను కూడా ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ దానికి తగ్గట్టుగా లక్షల కోట్లు వెచ్చించి ఆధునిక గదులు, డిజిటల్ బోర్డ్ బోధన, ఫ్యాన్లు,ల్యాబ్ మెటీరియల్, ఇలాంటివి ఎన్నో ఏర్పాటు చేస్తూ పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాం ఇలో విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన గురువులు వృత్తిని గాలికి వదిలేసి పక్కదారిలో సంపాదన కోసం పాకులాడటం తీవ్ర చర్చనీయాంశం గా మారింది. మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యాతో పాటు ఉత్తీర్ణత శాతం అధికంగా వస్తోంది అందులో పనిచేసే ఉపాధ్యాయులు 10 నుంచి 20 వేలకు పని చేసే ప్రైవేటు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తుంటే లక్షలాది రూపాయలు జీతాలు తీసుకు ంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంకే స్థాయిలో పని చేయాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయులు తమకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ యూనియన్ల పేరుతో చలామణి అవ్వడం సిగ్గుచేటు ఇదిలా ఉండగా పాఠశాలలో తరగతి గదిలోకి ఉపాధ్యాయుల సెల్ఫోన్లు అనుమతి లేదు అయినప్పటికీ ఉపాధ్యాయులు తరగతిలో సెల్ఫోన్లో చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నాం ్నది బహిరంగ విమర్శ ఇంత జరుగుతున్న పర్యవేక్షించాల్సిన విద్యా శాఖ అధికారులు నిద్రమత్తులో ఉండడం విమర్శలకు తావిస్తోంది.

అన్ని అంశాల్లో వెనుకబడ్డారు

- అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబర్ 19, ప్రభాతవార్త

జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ అన్ని అంశాలలో పూర్తిగా వెనుకబడిట్లు గుర్తించామి, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లాకలెక్టర్ టి .ఎస్. చేతన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసిడిఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల పనితీరు గురించి ఇన్చార్జ్ పిడి ఐసిడిఎస్ సుధా వరలక్ష్మి, సంబంధిత సీడీపీఓలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా విషయాల్లో ఐసిడిఎస్ శాఖ ద్వారా సత్ఫలితాలు కనబడలేదని జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు సకాలంలో సక్రమంగా పాలు, గుడ్లు పంపిణీ జరగాలని దీనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పిల్లలలో పోషక ఆహార లోపం లేకుండా చూడాలని, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు మరియు తాగినీటి సౌకర్యాలు కల్పించాలని, నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు మరియు తాగునీటి సౌకర్యాల పనులను త్వరగా తిను పూర్తి చేయాలని ఈ విషయంలో గ్రామీణ నీటిపారుదల శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరిగా చేపట్టాలని, అంగన్వా డీ కార్యకర్తలకు అప్పగించిన పనుల పై పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్ట ర్ సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టడానికి గ్రామస్థాయి మరియు మండల స్థాయిలలో నిర్వహించబోయే సమావేశాలు మరియు అవగాహన కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఇన్చార్జ్ ఐసిడిఎస్ పిడిను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 154 అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంతలు మరియు ఇతర సామాగ్రి పంపిణీ పనులను వెంటనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతిరోజు సిడిపిఓ మరియు సూపర్వైజర్లు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి నిర్లక్ష్యంగా ఉన్న కేంద్రాల కార్యకర్త మీద చర్యలు తీసుకోవాలని, పనిచేసేవారు ఏ హోదాలో ఉన్నప్పటికీ వారిని ప్రోత్సహిస్తూ అట్టివారి సేవలనువినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారిని సంప్రదించి ఫో క్సో చట్టం మరియు అవగాహన సదస్సులు సమావేశాల గురించి చర్చించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపు ల ద్వారా చిన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలన్నారు. సమావేశానికి హాజరయ్యే ముందు వాస్తవ నివేదికలను సమర్పించాలని తెలిపారు. బాల్యవివాహాల పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు సమావేశాలను ఆయా ఆర్డీవోలతో సమన్వయం చేసుకొనినిర్వహిం చాలన్నారు. మండల స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి శాఖ పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ పి .డి. సుధా వరలక్ష్మిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్ లో పని చేసే ఉద్యోగ సిబ్బంది అంకితభావం చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించాలని ఏవైనా సమస్యలు ఉంటే దాని దృష్టికి తీసుకొని వస్తే వాటి స్థానంలో పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇకపై తానే స్వయంగా ఐసిడిఎస్ పనితీరుపై ప్రత్యేకంగా దృష్టిని సారిం చడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కొన్ని ప్రాంతాలలో సిడిపిఓలు చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించ లేక పోతున్నారని తమ పరిధిలో ఉన్న సమస్యలు జిల్లా కేంద్రానికి ప్రజా పరిష్కార వేదికకు వస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాం టివి భవిష్యత్తులో పునరావృతం కాకూడదని హెచ్చరించారు. పెనుగొండ ,హిందూపురం మడకశిర ,గుడిబండ, తదితర ప్రాజెక్టులలో పనితీరు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్‌రెడ్డి, ఎస్‌డిసి సూర్యనారాయణ రెడ్డి, డిసిఓ సుదిష్ , డి సి పి ఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

కందుల కొనగోలు తూకాల్లో మోసంపై తిరగబడ్డ రైతులు..!

- చాబాల గ్రామంలో ఐచర్ వాహనం అడ్డుకొని ఆందోళన - గ్రామానికి చెందిన మధ్యవర్తిను చుట్టుముట్టి నిలదీత

- 50 కేజీల బస్తాకు 12 కేసులు కొట్టేస్తున్నారని ఆగ్రహం - పోలీస్ స్టేషన్‌కు చేరిన తూకాల్లో మోసం పంచాయతీ

కందుల లోడ్ ఐచర్ వాహనాన్ని అడ్డుకొంటున్న రైతులు

మధ్యవర్తిను నిలదీస్తున్న రైతులు

ఐచర్ వాహనంలో లోడ్ చేసిన కందుల బస్తాలు

రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కందుల కొనగోలు తుకాల్లో జరుగుతున్న మోసంపై రైతులు తిరగబడిన ఘటన వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో గురువారం సాయం త్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మధ్యవర్తి సహకారంతో కూడేరు మండలానికి చెందిన కొందరు వ్యాపారులు రైతుల ఆరుగాలం శ్రమను యథేచ్ఛగా దోపిడి చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని ఆందోళన నిర్వహించారు. గురువారం మధ్యవర్తి సహకారంతో గ్రామానికి వచ్చిన వ్యాపారులు పలువురు రైతుల నుండి క్వింటాల్ 7,800 రూపాయల ప్రకారం కందుల కొనగోలు చేపట్టారు. తమ వెంట తెచ్చుకున్న కాటాతో రైతుల నుండి 50 కేజీల బస్తాల తూకం వేసి తమవెంట తెచ్చుకున్న ఐచర్ వాహనంలో లోడ్ చేశారు. ఈ క్రమంలోనే కొందరు రైతులకు అనుమానంవచ్చి వ్యాపారులు తెచ్చిన కాటాకు బదులు స్థానికంగా ఉన్న కాటా ద్వారా కందుల బస్తాలను తూకం వేయగా మోసం బట్టబయలైంది. 50 కేజీలంటూ తూకం వేసి లోడ్ చేసిన బస్తాను మళ్లీ తూకం వేయగా ఆ బస్తాలు 62 కేజీలు తూగడంతో అక్కడున్న రైతులందరూ అవాక్కై తిరగబడి బస్తాలు లోడ్ చేసిన ఐచర్ వాహనాన్ని అడ్డుకొని మధ్యవర్తిను చుట్టుముట్టి నిలదీశారు. ఎన్నాళ్ళ నుంచి ఇలా మోసంచేసి మా శ్రమను దోచుకొంటున్నారని మండిపడ్డారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ కందుల ధర 8,000 రూపాయలు ఉండగా ఊరికొచ్చి కొనగోలు చేస్తున్నారని 7,800 రూపాయలకే ఇస్తుంటే అందులోనూ ఇంత పెద్ద మోసం చేసి మా శ్రమను దోచుకుంటారా అంటూ ధ్వజమెత్తారు. దీంతో సదరు మధ్యవర్తి తూకంలో వ్యత్యాసానికి కూడా తాను డబ్బులు కట్టిస్తానని చెప్పినా రైతులు శాంతించలేదు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు గ్రామానికి చేరుకొని ఆందోళనకు దిగిన రైతుల నుండి వివరాలు సేకరించి మధ్యవర్తిను విచారించారు. కాగా రాత్రి పంచాయతీ వజ్రకరూరు పోలీస్ స్టేషన్ చేరింది.

ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా సాగుతున్న పోలీస్ క్రీడలు

-టెన్నీ కాయిట్ ఆడి క్రీడకారులను ఉత్తేజపరిచిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, డిసెంబర్ 19,ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహిస్తున్న పోలీస్ క్రీడలు రెండవ రోజు ఉల్లాసంగా ఉత్సాహభరింగా కొనసాగాయి. గురువారం పోలీస్ క్రీడల్లో వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో క్రీడాకారుల మధ్య అత్యంత ఉత్కంఠభరి తంగా పోటీలు కొనసాగాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి.రత్న మహిళా విభాగంలో జరుగుతున్న మహిళా విభాగంలో టెన్నీకాయిట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు.వాలీబాల్ పోటీల్లో ధర్మవరం సబ్ డివిజన్, ఆల్ వింగ్స్ మధ్య జరిగిన ఫైనల్ పోటీల్లో ధర్మ వరం సబ్ డివిజన్ జట్టు విజేతగా నిలవగా, రన్నర్స్‌గా ఆల్ వింగ్స్ జ ట్టు నిలిచింది. అదే విధంగా కబడి ఫైనల్ పోటీల్లో ధర్మవరం సబ్ డివిజన్, జిల్లా ఆర్మ్ రిజర్వు డు జట్ల మధ్య జరిగిన పోటీల్లో జిల్లా డిఆర్ఎ ఆర్మూ రిజర్వుడు జట్టు విన్నర్స్‌గా, ధర్మవరం సబ్ డివిజన్ టు రన్నర్స్‌గా నిలిచాయి. ఈ క్రీడలను జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో పోలీసు ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడ స్ఫూర్తిని కల్పించేందుకు స్థానిక పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోలీ సు స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ రెండువ రోజు గురువారం ఉత్సా హంగా జరిగాయి. జిల్లా పోలీసు శాఖలో పని చేస్తున్న ధర్మవరం, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, పెనుగొండ సబ్ డివిజన్లు, ఆర్మడ్ రిజర్వు, విభాగాలకు చెందిన పోలీసు జట్లు ఉత్సాహ భరితంగా ఈ స్పోర్ట్సు మీట్‌లో పాల్గొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ హోదాలతో తారతమ్యం లేకుం డా ఎంతో ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. గేమ్స్ విభాగాలలో కబడ్డీ, వాలీ బాల్, త్రో బాల్, టెన్నికాట్ ,స్పోర్ట్స్ విభాగాలలో 100, 400 మీటర్లు పరుగు, ఇతర క్రీడలులో మహిళా, పురుషలకు వేరు వేరుగా నిర్వహించగా పోలీస్ క్రీడకారులు ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ క్రీడలు శుక్రవారంతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనిఎ సులు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్ర హ్మణ్యం రెడ్డి, ఆర్ఐలు, వలి, మహేష్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, పీడీలు రామకృష్ణ, వెంకటేష్ ఆర్ఎస్ఐలు, వీరన్న ప్రదీప్ సింగ్ ప్రసాద్ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా ఎస్పి వి.రత్న

గెలుపొందిన క్రీడాకారులతో జిల్లా ఎస్పి

వైసీపీ అధినేతతో పురం నాయకులు

హిందూపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నాయకుల సమీక్ష సమావేశం గురువారం తాడేపల్లి లో నిర్వహించగా పార్టీ అధినేత వైయస్ జగన్ ను హిందూపురం నాయకులు కలిశారు. హిందూపురం నియోజక వర్గం పార్టీ ఇంచార్జ్ దీపిక, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడి నుం చి ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. సమీక్ష అనంతరం దీపికా వేణు రెడ్డి తమ ప్రాంతానికి చెందిన నాయకులను జగన్ కు పరిచయం చేశారు. వారికి భుజం తట్టి జగన్ ప్రోత్సహిస్తూ పార్టీ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని తాను ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్‌కు పలువురు నాయకులు జ్ఞాపికల ను అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు రాము, మన్సూర్ ఖాన్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, చిలమత్తూర్ ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, లేపాక్షి నిస్సార్, సీఎన్పీ నాగరాజు, కొటిపి శ్రీనివాస్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అధినేతతో దీపిక వేణు రెడ్డి తదితరులు

సౌరవిద్యుత్ పొదుపుపై విద్యార్థులకు అవగాహన

- ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం గుత్తిరోడ్డులోని మాంటిసోరి స్కూల్‌లో విద్యా ర్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిం చారు. ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. దాదాపు 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులు విద్యుత్ పొదుపు గురించి అవగాహన కలిగి వుండాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు కూడా తెలియచేయాలన్నారు. సౌర విద్యుత్ గురించి కూడా విద్యార్థులకు తెలియచేశారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జెవి రమేష్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు చేస్తే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని విద్యుత్ పొదుపు చేస్తే బొగ్గు కాల్చడం తగ్గుతుందని కార్బన్‌డయాక్సైడ్ వంటి విషవాయువుల విడుదల కూడా తగ్గుతుందని విద్యార్థులకు సూచించారు. అలాగే వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి ప్రసన్న, రెండవ బహు మతి గీతిక, మూడవ బహుమతి భువన్ గెలుపొందన్నారు. వక్తృత్వపోటీల్లో మొదటి బహుమతి శివప్రజ్ఞ, రెండవ బహుమతి షాహిద్, మూడవ బహుమతి నితిషా కైవశం చేసుకున్నారు. గెలుపొందిన వారికి ఎస్ఇ సంపత్‌కుమార్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూట ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ అకౌంటెంట్ ఆఫీసర్ గంగన్న, డి6 సెక్షన్ ఏఇ ప్రసాద్, స్కూల్ కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ఈ నెల 27న నియోజకవర్గ స్థాయిలో కరెంటు చార్జీల పెంపుపై నిరసనలు

ముదటిపేజి తరువాయి... ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైసీపీ ప్రభుత్వంలో చేసిన మేలును జనం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు :

.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయని కేసులు కూడా పెడతారని, జైల్లో కూడా పెడతారని, ప్రతి కష్టానికి ఫలితం ఉంటుందని, చీకటి తర్వాత వ ఎలుగు ఉ ంటుందని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నా వైపు చూడండని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ నేతలకు విజ్ఞప్తి చేశారు. 14 నెలలు నన్ను జైలులో పెట్టారు. నా భార్య బెయిల్ ఫిటీషన్ క నీసం 20 సార్లు పెట్టి ఉంటుంది. కింద కాంగ్రెస్, పైన కాంగ్రెస్‌లు ఎన్ని కష్టాలు పెట్టినా నేను ముఖ్యమంత్రి కాలేదా. ఇది ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని వై.ఎస్.జగన్ సూచించారు. ఎల్లకాలం ఎవరూ కూడా భయడపాల్సిన అవసరం లేదని, ఎలాంటి పరిస్థితులనైనా ఢీ కొనేలా ఉంటామని మీ అందరికీ జగన్, పార్టీ తోడుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సాగునీటి సంఘాల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన ఇన అపహాస్యం చేశారని, సచివాలయం స్థాయిలో ఇవ్వాల్సిన నో డ్యూవ్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా చేశారు. విఆర్ఓలను మండల కేంద్రాలకు రప్పించి పోలీసులను కాపలా గాపెట్టించి ఎన్నికలు జరిపారని, అలాంటప్పుడు ఎన్నికలు జరపడం ఎందుకని ఆయన గర్జించారు. విజన్-2047 పేరిట మరో డ్రామా నడుస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టోకు దిక్కులేదు, ఇప్పుడు 2047కు అర్థం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయస్సు దాదాపు 80 ఏళ్లు ఒక మనిషిని అభివృద్ధి బాటలో నడిపించడమే విజన్ అని నేను నమ్ముతాను. ఇప్పటి పిల్లాడు 20 ఏళ్ల తర్వాత ఎలా ఉంటారన్న దానిపై మనం ఆలోచన చేస్తే అదే విజన్‌అవుతుందని వైఎస్‌జగన్ వివరించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో దాదాపు 250 మంది ఉమ్మడి అనంతపురంజిల్లాలోని వైసిపికి చెందిన జడ్పిటిసిలు, ఎంపిపిలు, పార్టీ మండల కన్వీనర్లు, పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ సమన్వయ కర్తలు పెద్ద ఎత్తున హాజ